ఎంపీ 'బండి' జన్మదిన వేడుకలు

సత్తుపల్లి: వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సత్తుపల్లి, డిసెంబర్ 24 : రాజ్యసభ సభ్యులు, హెటిరో డ్రగ్స్ అధినేత డాక్టర్ బండి పార్థసారథిరెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం మాజీ ఎమ్మెల్యే సంద్ర వెంకటవీరయ్య క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ నాయకులు నిర్వహించారు. కేక్ కట్ చేసి యాచకులు, దివ్యాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కల్లూరులో బీఆర్ఎస్ నాయకులు నిర్వహించారు. పెనుబల్లి మండలంవీ .ఎం.బంజర రింగ్ సెంటర్‌లో పార్థసారథిరెడ్డి జన్మదిన కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. పెనుబల్లి ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. తల్లాడలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి నిర్వహించారు. వేంసూరు మండలం మర్లపాడు బీఆర్ఎస్ కార్యాలయంలో డీసీసీబీ డైరెక్టర్ సంజీవరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాలా వెంకటరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. వృద్ధుల శరణాలయంలో వృద్ధులకు రగ్గులను అందజేశారు.

లచ్చగూడెంలో వైద్య శిబిరం

చింతకాని, డిసెంబర్ 24 : మండలంలో లచ్చగూడెం గ్రామంలో వైస్ఎంపీపీ గురజాల హనుమంతరావు, సర్పంచ్ గురజాల ఝాన్సీల ఆధ్వర్యంలో మేక్స్‌విజన్ వైద్యులు ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. డాక్టర్ శరత్ గ్రామంలోని 300 మంది రోగులను పరీక్షించి రోగులకు ఉచితంగా మందులు అందించారు.

కేంద్ర పథకాలపై అవగాహన

చింతకాని, డిసెంబర్ 24 : కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించే అభివృద్ధి సంక్షేమ పథకాలపై సర్పంచ్ బండి సుభద్ర, కార్యదర్శి షేక్ సైదులు ఆదివారం గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, ఇతర శాఖ అధికారులు పాల్గొన్నారు.

పాత కాలువకు నీరివ్వాలని వినతి

కూసుమంచి, డిసెంబర్ 24: పాలేరు రిజర్వాయర్ పరిధిలోని పాత కాలువకు సాగునీరు ఇవ్వాలని కోరుతూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ఆదివారం పాలేరులో రైతులు విజ్ఞప్తి చేశారు. పాత కాలువ కింద పంటలకు నీరు లేదనే విషయాన్ని మంత్రికి వివరించగా ఈఈ వెంకటేశ్వరరావును వివరాలు అడిగి తెలుసుకున్నారు. దీనిపై ఈఎన్‌సీతో మాట్లాడుతానని హామీ ఇచ్చారు.

సస్యరక్షణతోనే దిగుబడులు

మామిడి పంటకు అనుకూలంగా వాతావరణం
జిల్లాలో 11,324 ఎకరాల్లో తోటల సాగు
సాగుపై జిల్లా ఉద్యాన అధికారి జినుగు మరియన్న సూచనలు

భద్రాద్రి కొత్తగూడెం, డిసెంబర్ 24 (నమస్తే తెలంగాణ) : 'జిల్లాలో మామిడి పంటకు ఈ సంవత్సరం అనుకూలమైన వాతావరణం ఉంది. ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు సస్యరక్షణ చర్యలు తప్పక చేపట్టాలి' అని జిల్లా ఉద్యాన అధికారి జినుగు మరియన్న తెలిపారు. 11,324 ఎకరాల్లో రైతులు మామిడి తోటలు సాగు చేస్తున్నారని, అన్నపురెడ్డిపల్లి, అశ్వారావుపేట, దమ్మపేట, చండ్రుగొండ, ములకలపల్లి, పాల్వంచ, టేకులపల్లి, ఇల్లెందు, జూలూరుపాడు తదితర మండలాల్లో ఎక్కువగా సాగు చేస్తున్నారని వివరించారు. ముఖ్యంగా బంగినపల్లి, దశేరి, కేసరి, హిమాయత్, రాయల్ స్పెషల్, తోతాపురి, చిన్న రసాల సాగు ఎక్కువగా చేస్తున్నారన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాత్రిపూట 15 డిగ్రీలలోపు ఉష్ణోగ్రత ఉన్నదని, ఇలా మరో వారంపాటు ఉండవచ్చని చెప్పారు.

మొగ్గ దశలో చేపట్టాల్సిన చర్యలు

- పూ మొగ్గలు బయటకు వచ్చే వరకు నీటి తడి ఇవ్వకూడదు.
- మొగ్గ పగిలే దశలో పొటాషియం నైట్రేట్ పది గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచికారీ చేస్తే మొగ్గ త్వరగా పగిలి పూత వచ్చే అవకాశం ఉంది.
- జూన్-జూలై నెలల్లో ఎరువులు వేయకలేక పోయిన వారు ఒక చెట్టుకు 2 కిలోల సింగిల్ సూపర్ పాస్ఫేట్, ఒకటిన్నర కిలోల యూరియా, ఒకటిన్నర కిలోల పొటాష్ వేసుకోవాలి.
- నీటి వసతిలేని వారు పిందె దశలో ఒక శాతం యూరియా ద్రావణాన్ని 15 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేసుకోవాలి.
- పూత ఆలస్యమైన తోటల్లో కాయ పెరుగుదల దశలో తప్పనిసరిగా డ్రిప్ ద్వారా నీరు పెట్టుకోవాలి.
- సాగునీటి సౌకర్యం లేని వర్షాధారపు తోటల్లో పెరుగుతున్న పిందెలు, కాయలపై ఒక శాతం యూరియా ద్రావణం పిచికారీ చేయాలి.

చీడపీడల యాజమాన్యం

- ఆకులపై బూడిద మచ్చలు కనిపిస్తే ముందు జాగ్రత్త చర్యగా నీటిలో కరిగే గంధకం 3 గ్రాములు లేదా సాఫ్ 2 గ్రాములు లీటరు నీటిలో కలిపి చెట్లపై పిచికారీ చేయాలి.
- ఆకులపై నల్లమచ్చలు ఉంటే అవి పూ కొమ్మలకు సోకి పూత రాలిపోతుంది. అందుకే ముందుగా లీటరు నీటికి కాపర్ ఆక్సిక్లోరైడ్ 3 గ్రాములు కలిపి పిచికారీ చేసి పూతకు ముందే నివారించాలి.
- పూత, పిందె దశలో ఆకుమచ్చ తెగులు వ్యాప్తి చెందితే లీటరు నీటికి గ్రాము కార్బండిజమ్ కలిపి 15 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేయాలి.
- తేనె మంచు పురుగు ఉధృతి ఎక్కువైనప్పుడు డైమిథోయేట్ 2 మిల్లీలీటర్లు లేదా ఎసిఫేట్ 1.5 గ్రాములు నీటిలో కలిపి పిచికారీ చేయాలి.
- చెట్ల కింద పాదుల్లో పవర్ వీడర్‌తో మట్టిని బాగా కలియబెట్టాలి. దీంతో నేలలో ఉండే పిండినల్లి, పండు ఈగ కోశస్థ దశలు నాశనమవుతాయి. ఈ పురుగుల నివారణకు ఒక చెట్టు పాదుల్లో క్లోరిపైరిపాస్ పొడి మందు సుమారు 250 గ్రాముల చొప్పున చల్లాలి.
- పిండినల్లి నేల నుంచి చెట్టుపైకి పాకకుండా చెట్టు ప్రధాన కాండంపై గ్రీజు పూసిన ప్లాస్టిక్ పేపర్లను భూమి నుంచి ఒకటిన్నర అడుగుల ఎత్తులో కాండం చుట్టూ చుట్టాలి.
- పండు ఈగ ఉధృతిని గమనించేందుకు ఎకరానికి నాలుగు లింగాకర్షక బుట్టలను అమర్చాలి.

జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

పతకాలు సాధించిన గురుకుల విద్యార్థులు

శ్రీరాముల ఉపేంద్ర

చిలువేరు జయశ్రీ

మధిరరూరల్, డిసెంబర్24 : ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో జరిగిన జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో మండల పరిధిలోని మాటూరు హైస్కూల్ విద్యార్థి శ్రీరాముల ఉపేంద్ర, జావలిన్‌త్రో విభాగంలో ద్వితీయ స్థానం, ట్రయత్లాన్ బీ విభాగంలో చిలువేరు జయశ్రీ తృతీయ స్థానం సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చెరుపల్లి శ్రీహరి తెలిపారు. విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్న పీఈటీ గుంటుపల్లి రమాదేవిని సర్పంచ్ మేడిశెట్టి లీలావతి, ఎంపీటీసీ అడపాల వెంకటేశ్వర్లు, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ మేడిశెట్టి రామకృష్ణారావు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

కొణిజర్ల, డిసెంబర్ 24 : ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో జరిగిన జూనియర్ అథ్లెటిక్స్ పోటీల్లో మండలంలోని అమ్మపాలెం మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి సత్తా చాటుకున్నారు. పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని షేక్ ముబిన్ షాట్‌పుట్, జావలిన్‌త్రోలో బంగారు పథకాన్ని సాధించింది. సయ్యద్ అర్షద్, షేక్ అశ్రఫ్ ఈవెంట్స్‌లో సిల్వర్, బ్రౌన్ మెడల్స్ సాధించారు. విద్యార్థులను, శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడు వీ.హరీష్‌ను ప్రిన్సిపాల్ ఆర్.సైదులు, ఆర్ఎల్‌సీ ఎం.జె.అరుణకుమారి, విజిలెన్స్ అధికారులు సీతారాములు, జమీల్‌పాషా అభినందించారు.

బీఆర్ఎస్ నాయకుల నివాళి

మధిర, డిసెంబర్ 24 : బీఆర్ఎస్ నాయకుడు కొండబాల కోటేశ్వరరావు సతీమణి రాజేశ్వరి ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని ఆయన నివాసంలో ఆదివారం నిర్వహించారు. ఆమె చిత్రపటానికి జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు, డీసీసీబీ చైర్మన్ వైస్‌చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, నాయకులు బంధం శ్రీనివాసరావు, మొండితోక జయాకర్, రంగిశెట్టి కోటేశ్వరరావు, చావా రామకృష్ణ, రాఘవరావు, మంకెన రమేశ్, బంక మల్లయ్య, రావూరి శ్రీనివాసరావు, మోదుగుల నాగేశ్వరరావు పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

వైరారూరల్, డిసెంబర్ 24: వైరా మండలం గొల్లెనపాడు గ్రామంలో ఇటీవల మరణించిన నల్లమోతు జానయ్య దశదిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్‌లాల్ పాల్గొన్నారు. జానయ్య చిత్రపటానికి మదన్‌లాల్ పూలమాల వేసి నివాళి అర్పించి అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మేడూరి రామారావు, మాదినేని దుర్గాప్రసాద్, కొత్తా వెంకటేశ్వరరావు, నారాయణ, పుప్పాల అనంతరామయ్య, కారుకొండ బోస్, రంగా సత్యనారాయణ, మాదినేని లక్ష్మణ్, బిట్టు తదితరులు ఉన్నారు.

రైతు ఆత్మహత్యాయత్నం

చింతకాని, డిసెంబర్ 24: మండల పరిధిలో నాగులవంచ గ్రామానికి చెందిన తిరుపతయ్య అనే రైతు తన వ్యవసాయ పొలంలో ఆదివారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించాడు. తిరుపతయ్య తన కుటుంబంతో కలసి కొంత కాలంగా ఖమ్మంలో ఉంటున్నాడు. ఆదివారం తన పొలం వద్దకు వెళ్లి వెంట తెచ్చుకున్న పురుగల మందు తాగాడు. అపస్మారక స్థితిలో ఉన్న తిరుపతయ్యను చుట్టుపక్కల రైతులు గమనించి 108 ద్వారా ఖమ్మంలోని ఓ ప్రవేటు దవాఖానలో చేర్పించారు. 108 సిబ్బంది మనోహర్, గోపాలకృష్ణ ప్రాథమిక చికిత్స నిర్వహించారు. అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఘటనకు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

PUBLIC NOTICE

Under the instructions of my client M/S Shriram Finance Ltd, Kallur Branch Rep. by its Branch Manager it is stated that one **Damala Venkateswalu** S/o. Gopalaswamy, Aged : 45Years, **Occ :** Private Employee, **R/o.** H.No.6-158, Kallur Village and Mandal, Khammam District is creating mortgage against his property shown below as security for the proposed trade Loan. If anybody having any objection they can send the objections to me or to my client within 3 days from the date of publication of this notice and further objections if any shall not bind my client.

PROPERTY TO BE MORTGAGED

Tiled roofed hoouse in plinth area of 600 Sq.Feet bearing H.No. 6-158 in Sy.No. 298/A/A along withi ts house site to an extent of 968 Sq. yeards or 809 .36 Sq.Meters situated at Kallur Village And Mandal, Khammam District, SRO Kallur bounded by:**EAST**: House of Damala Andhrayogi, **WEST:** Grampanchayath Road, **NORTH:** Houses of Damala Jayaraju & Dyvapriyudu, **SOUTH**: Place of Damala Krishnaiah & Damala Andhrayogi

PALIVELA GANESH BABU
Advocate, Kothagudem, Bhadradri Kothagudem Dist.,Cell:9849246278
Dt: 21.12.2023

రేషన్ డీలర్ల సంఘం నూతన కమిటీ ఎన్నిక

కల్లూరు, డిసెంబర్ 24 : తహసీల్దార్ కార్యాలయంలో మండల రేషన్ డీలర్ల నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం మండల అధ్యక్షుడిగా గుడిద భిక్షంబాబు (చిన్నకోరుకొండి), కార్యదర్శిగా జిల్లెళ్ల భాస్కరరెడ్డి(కప్పలబంధం), ఉపాధ్యక్షుడిగా రాయల నాగేశ్వరరావు(పేరువంచ)తో పాటు కమిటీ సభ్యులు ఎన్నికయ్యారు. తొలుత డీలర్ల సమావేశం నిర్వహించారు.

డీసీసీబీ డైరెక్టర్ శ్రీనివాస్ మృతి

ఖమ్మం వ్యవసాయం, డిసెంబర్ 24: డీసీసీబీ డైరెక్టర్, చిరుమర్రి సొసైటీ అధ్యక్షుడు వేముల శ్రీనివాసరావు ఆదివారం సాయంత్రం గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. సమాచారం అందుకున్న డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం వెంటనే చిరుమర్రి గ్రామానికి వెళ్లారు. శ్రీనివాస్ మృతదేహానికి నివాళి అర్పించారు. నివాళి అర్పించిన వారిలో ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, డీసీసీబీ డైరెక్టర్ పి.రాంబ్రహ్మం ఉన్నారు.

నివాళి అర్పిస్తున్న కూరాకుల నాగభూషణం

టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణికి చేయూత

ఖమ్మం సిటీ, డిసెంబర్ 24: భోపాల్‌లో త్వరలో జరుగనున్న జాతీయస్థాయి స్కూల్ గేమ్స్‌లో ఖమ్మం నగరానికి చెందిన క్రీడాకారిణి ఎం.నిరీక్షణ టేబుల్ టెన్నిస్ పోటీలకు ప్రాతినిధ్యం వహించనున్నది. ఆమెకు చేయూత ఫౌండేషన్ బాసటగా నిలిచింది. దారి ఖర్చులకు గాను ఆదివారం ఆమెకు రూ.20 వేల ఆర్థిక సాయం చేసింది. నగదుతో పాటు టేబుల్ టెన్నిస్ బ్యాట్, షూస్, ట్రెయిన్ టికెట్స్ అందించింది. అనంతరం క్రీడాకారిణికి ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఆమెను క్రీడాకారిణిగా తీర్చిదిద్దిన అసోసియేషన్ కార్యదర్శి, కోచ్ సాంబమూర్తిని అభినందించారు. సంస్థ ప్రతినిధి గూడూరు కోటిరెడ్డి, జిల్లా యువజన, క్రీడల అధికారి టీ సునీల్‌రెడ్డి, బాలసాని విజయ్, టీటీ జిల్లా అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, స్కూల్ గేమ్స్ కార్యదర్శి నరసింహమూర్తి, అండర్-19 జిల్లా కార్యదర్శి మూసా, సభ్యులు పరిటాల చలపతిరావు, పర్సా పవన్ పాల్గొన్నారు.

నిరీక్షణను అభినందిస్తున్న 'చేయూత' బాధ్యులు

విశ్వవ్యాప్త పర్వదినం క్రిస్మస్

సత్తుపల్లి టౌన్: కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే సంద్ర

వైరా టౌన్: దుస్తులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

తల్లాడ: కానుక అందిస్తున్న ఎమ్మెల్యే మట్టా రాగమయి

వేంసూరు: పాస్టర్‌కు స్వీట్లు అందజేస్తున్న నాయకులు

ఖమ్మం రూరల్, డిసెంబర్ 24: కుల,మత తారతమ్యాలకు తావులేకుండా విశ్వవ్యాప్తంగా జరుపుకునే ఏకైక పండుగ క్రిస్మస్ అని రెవ. అబ్రహం అన్నారు. నాయుడుపేట గ్రామంలో పాస్టర్ మానుకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఆయన మాట్లాడారు. హైదరాబాద్‌కు చెందిన (ఆర్ఎఫ్ఓ) వర్ల పాపయ్య ముఖ్య అతిథిగా హాజరై కేక్‌కట్ చేశారు. క్షమ, ప్రేమ,దయ సేవాగుణాలను అలవర్చుకొని సన్మార్గంలో నడవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

మధిర, డిసెంబర్ 24 : ప్రభుత్వం ఆధ్వర్యంలో మధిర రెడ్డిగార్డెన్స్‌లో నిరుపేద క్రైస్తవ కుటుంబాలకు దుస్తులను మున్సిపల్ చైర్‌పర్సన్ మొండితోక లత, అధికారులు ఆదివారం పంపిణీ చేశారు. తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో సిలార్‌సాహేబ్, ఎంపీపీ మెండెం లలిత పాల్గొన్నారు.

సత్తుపల్లి, డిసెంబర్ 24: క్రిస్మస్ పండుగ త్యాగానికి, ప్రేమ, కరుణకు తార్కాణమని, క్రిస్మస్‌ను క్రైస్తవులందరూ సంతోషంగా ఆహ్లాదకర వాతావరణంలో జరుపుకోవాలని మాజీ ఎమ్మెల్యే సంద్ర వెంకటవీరయ్య ఆదివారం ఒక ప్రకటనలో ఆకాంక్షించారు. క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు.

సత్తుపల్లి టౌన్, డిసెంబర్ 24 : క్రిస్మస్ పర్వదినం పురస్కరించుకుని మాజీ ఎమ్మెల్యే సంద్ర వెంకటవీరయ్య ఆదివారం సాయంత్రం పలు చర్చిల్లో స్వీటుబాక్సులు పంపిణీ చేసి ఆయా చర్చిల్లో పాస్టర్లకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలోని ఆర్‌సీఎం చర్చి, జ్యోతినిలయంలోని చర్చిల్లో క్రిస్మస్ కేక్‌ను కట్‌చేసి సంద్ర పాస్టర్లకు, క్రైస్తవులకు స్వీట్లు పంపిణీ చేశారు.

తల్లాడ, డిసెంబర్ 24 : తల్లాడ రైతువేదికలో క్రిస్మస్ పండుగ, నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలుపుతూ క్రిస్మస్ కానుకలను ఎమ్మెల్యే మట్టా రాగమయి క్రైస్తవ కుటుంబాలకు అందించి శుభాకాంక్షలు తెలిపారు. నారాయణపురం గ్రామంలో కారుణ్య సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు జరిగాయి.

తిరుమలాయపాలెం, డిసెంబర్, 24 : క్రిస్మస్ వేడుకలకు మండలంలోని చర్చీలను ముస్తాబు చేశారు. తిరుమలాయపాలెం, మాదిరిపురం, సుబ్లేడు, పిండిప్రోలు తదితర గ్రామాల్లో చర్చీలను రంగురంగుల విద్యుత్ లైట్లతో అలంకరించారు.

వేంసూరు, డిసెంబర్24 : క్రిస్మస్ వేడుకలకు మండంలోని పలుగ్రామాల్లో చర్చిలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించడంతో పాటు, సెమీక్రిస్మస్ వేడుకలను ఆదివారం జరుపుకున్నారు. క్రిస్మస్ ముందు రోజు ఆదివారం క్రైస్తవులు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

వైరా టౌన్, డిసెంబర్ 24 : క్రీస్తు మార్గం శాంతి మార్గమని, క్రీస్తు చూపిన బాటలో ప్రతిఒక్కరూ నడవడం ఆనందమని ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ అన్నారు. ప్రభుత్వం క్రైస్తవులకు అందించే క్రిస్మస్ దుస్తుల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాక్షలు తెలియజేశారు. ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాల్లో ఆరాధించబడుతున్న ఆరాధ్య దైవం క్రీస్తుఅని ఆయన సన్నిధిలో నడుస్తున్న మీరంతా ధన్యులని అన్నారు. ఆర్‌సీఎం చర్చి రోడ్డులో నేత్ర ఐ కేర్ ఆప్టికల్స్ కంటి వైద్య సహాయ నిపుణులు సూతకాని శ్రీకాంత్ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ పాల్గొన్నారు.

వైరా రూరల్, డిసెంబర్ 24 : వైరా మండలం రెబ్బవరం గ్రామంలో సెమీక్రిస్మస్ వేడుకలను ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ కేక్ కట్ చేశారు.

తల్లాడ, డిసెంబర్ 24 : తల్లాడ లూర్దుమాత పాఠశాలలో ఆదివారం సెమీక్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు మాట్లాడుతూ క్రీస్తు జననం సర్వ మానవాళికి రక్షణ దినమని పేర్కొన్నారు.

కల్లూరు, డిసెంబర్ 24: క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని నియోజకవర్గ పరిధిలో ఉన్న అన్ని చర్చిలకు స్వీట్లు పంపిణీ చేస్తూ కాంగ్రెస్ నాయకులు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కల్లూరు లిటిల్‌ఫ్లవర్ చర్చిలో చర్చి ఫాదర్ సురేశ్‌కు ఎమ్మెల్యే రాగమయి పంపిన స్వీట్లను కాంగ్రెస్ నాయకుడు పసుమర్తి చందర్‌రావు అందించారు. కార్యక్రమంలో ఎస్.కే.యాకుబ్‌అలీ, ఉబ్బన గోపాలస్వామి, పెద్దబోయిన శ్రీనివాసరావు, బయ్యర్ల కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

రూరల్: కేక్ కట్ చేస్తున్న పాస్టర్లు, రెవరెండ్ అబ్రహం

కల్లూరు: చర్చిలో స్వీట్లు పంచుతున్న పసుమర్తి

వైరా రూరల్: సెమీ క్రిస్మస్ వేడుకలు

తిరుమలాయపాలెం: ముస్తాబైన చర్చి

పెనుబల్లి: ముస్తాబైన చర్చి

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **వైరా బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రర్ తనఖా చేయించుకొని **సూరేపల్లి గదాధర**, S/o : **సూరేపల్లి వెంకటేశ్వర్లు**, **వయస్సు** : 30సం॥లు, **వృత్తి** :ఉద్యోగం, **నివాసం** : గొల్లపూడి గ్రామం, వైరా మండలం,ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి :

ఖమ్మం జిల్లా రిజిష్టేషన్ వారి యులాభా, వైరా సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలో ఖమ్మం జిల్లా,వైరా రెవిన్యూ మండలం, వైరా మండల పరిషత్తు, గొల్లపూడి గ్రామపంచాయితీలో చేరిన గొల్లపూడి రెవిన్యూ గ్రామ హద్దులలో గొల్లపూడి రెవిన్యూ సర్వే నెం. 881/ఆ య.2.00 మింజామలే **దాక్కుమెంట్ నెం. 773/2003** చేసిన పాట్లలో ఒకటవ నెంబరు ప్లాటు య. 8 1/2 సెంట్లు, ఎనిమిదిన్నర సెంట్లు అనగా 411.4 చ॥గ॥, ఇందుకు చదరపు మీటర్లు :343.98 గల భాళీ నివేశన స్థలమునకు హద్దులు : **తూర్పు:** 12 అడుగుల వెడల్పు గల బజారు, **దక్షిణము** : హలావత్ భద్రూ గారి ఇంటి స్థలం, **పడమర** : కనగాల వెంకటరామారావు గారి 2 నెంబరు ప్లాటు, **ఉత్తరం** : కనగాల వెంకటరామారావు గారి భాళీ స్థలం.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మధిర బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రర్ తనఖా చేయించుకొని **ఐంకా రాంబాయమ్మ**, W/o : **జీవరత్నం**, **వయస్సు** : 47సం॥లు, **వృత్తి** : గృహిణి, **నివాసం** : ఇ.నెం. 5-39/ఎ, ఖమ్మంపాడు గ్రామం, మధిర మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి :

ఖమ్మం జిల్లా రిజిస్ట్రారు వారికి చెందిన మధిర సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలోని ఖమ్మంపాడు గ్రామమందుగల (ఎస్ఎస్‌మెంట్ నెం.527) ఇంటి నెం. 10-10 గా గల ఆర్‌సీసీ గృహము నిర్మాణ వైశాల్యం 251.23లు రేకుల గృహము నిర్మాణ వైశాల్యం 317.46 లు ఎసిసి టాయిలెట్స్ కట్టుబడి విస్తీర్ణము : 57.48లు, **దాక్కుమెంట్ నెం.3184/2023** ఇందులో గల కరెంట్ మీటర్, నీటి పంపు యుక్తముగా గల మొత్తం స్థల విస్తీర్ణము : 250.66 చ॥గ॥లు గల స్థిరాస్తినకు హద్దులు : **తూర్పు:** అద్దంకి కొండలరావు గారి ఇల్లు, **దక్షిణము** : బంక దానేలు గారి ఇల్లు, **పడమర** : గ్రామపంచాయితీ రోడ్డు, **ఉత్తరం** : బంక ఏసాబు గారి ఇల్లు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED

jobs Apply Now!

★**త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు** వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.

NT-314383-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్రైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు

సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు

సెల్ : 9182777616

సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం

సత్తుపల్లి టౌన్, డిసెంబర్ 24 : సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని సింగరేణి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కార్మికులకు సెలవుదినంగా ప్రకటించడానికి కృషిచేస్తామని ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. ఆదివారం జే